తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
08 జూలై 2026
పేజీలు : 8
Follow :



## విద్యా సంస్థల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు

### మునిపల్లి జ్యోతిబాపూలే కళాశాల ఆకస్మిక తనిఖీ : కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టీకరణ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 07 జనంసాక్షి** వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, కళాశాలల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. జక్రాన్పల్లి మండలం మునిపల్లిలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, తరగతి గదులు తదితర వాటిని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, సదుపాయాల గురించి ఆరా తీశారు.వంట గది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ అపరిశుభ్రంగా ఉంది, ఈగలతో నిండి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత గురించి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నందున, ఏజెన్సీని మార్చాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ముప్పిరిగొనే ప్రమాదం ఉన్నందున పరిశుభ్రత విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో రాజీ పడవద్దని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపిస్తూ, శుచి, శుభ్రతతో కూడిన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం బై.పీ.సీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థినులతో భేటీ అయ్యారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ తదితర సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, విద్యార్థినుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతిభ చూపిన బాలికలకు బహుమతులు అందించి ప్రోత్సహించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ అనూష తదితరులు ఉన్నారు.

## శాస్త్రీయంగా దర్యాప్తు చేయాలి : రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

గోదావరిఖని, జనంసాక్షి :
నేరాల దర్యాప్తును శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. మంగళవారం కమిషనరేట్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి,మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,డ్యూటీ మీట్ అనేది కేవలం అవార్డులు,రివార్డులు అందుకోవడానికి నిర్వహించే కార్యక్రమం కాదని, పోలీస్ సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి,రోజువారీ విధుల్లో స్వీయ సమీక్ష చేసుకునేందుకు ఇది ఉత్తమ వేదిక అని అన్నారు.పోటీల్లో గెలుపు,ఓటముల కంటే పాల్గొనే అధికారులు పొందే అనుభవమే ముఖ్యమని,డ్యూటీ మీట్‌లో నేర్చుకున్న అంశాలను తమ యూనిట్లలో అమలు చేస్తే పనితీరు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో నేరాల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లకు సంబంధించిన మెళకువలను నేర్చుకునే అవకాశం ఈ డ్యూటీ మీట్ ద్వారా లభిస్తుందని చెప్పారు.
శాస్త్రీయ దర్యాప్తు, వేలిముద్రల విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో పోలీసులు తమ ఆలోచనలు, అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి డ్యూటీ మీట్‌లు దోహదపడతాయని తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన అధికారులు కాళేశ్వరం జోన్ తరఫున హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారని వెల్లడించారు.కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఫోరెన్సిక్ సైన్స్,క్రిమినల్ ఇన్వెస్టిగేషన్,క్రిమినల్ లా,రాత పరీక్ష, మెడికో–లీగల్,క్రైమ్ సీన్ ఫొటోగ్రఫీ అంశాలపై రాత, ప్రాయోగిక పరీక్షలు నిర్వహిస్తారు.
యాంటీ సబోటేజ్ చెక్ విభాగంలో వాహనాల తనిఖీ,ప్రాంగణాల తనిఖీ,గదుల తనిఖీ, యాక్సెస్ కంట్రోల్ అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.
కంప్యూటర్ అవగాహన విభాగంలో కంప్యూటర్ అవగాహన,ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై పరీక్షలు నిర్వహిస్తారు.



డాగ్ స్క్వాడ్ పోటీలు విభాగంలో ట్రాకింగ్, పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల గుర్తింపు వంటి అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు గోపి, బాబూరావు,సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు,ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,ఆర్ఐలు దామోదర్,శేఖర్, మల్లేశం,పెద్దన్న, రమేష్‌తో పాటు కాళేశ్వరం జోన్ పరిధిలోని వివిధ జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ పి.హరిప్రసాద్

**జమ్మికుంట, జూలై 7 (జనంసాక్షి):**
జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ పి. హరిప్రసాద్ ని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాల్సింది గా ట్రైనీ కలెక్టర్‌ను ఆహ్వానించి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, మేనేజర్ శ్రీజి. రాజిరెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

- ఆగస్టు 6వ తేదీన హైదరాబాదులో జరిగే బీసీల శంఖారావాన్ని విజయవంతం చేద్దాం
- తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్



**కరీంనగర్ బ్యూరో, జూలై 7 (జనంసాక్షి) :** మంగళవారం రోజు నగరంలోని సుభాష్ నగర్ బౌద్ధ విగ్రహం చౌరస్తాలో తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకురాలు ఆసియా సుల్తానా ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ హాజరై జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న వారందరూ నేడు అన్ని రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని అందుకే ఈ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా ఉద్యమకారుల సంక్షేమాన్ని చేపట్టాలని అన్నారు. అదేవిధంగా కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని నమ్మబలికి ఓట్లు దండుకున్న ఈ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత బీసీల సంక్షేమాన్ని మరిచిందన్నారు. అందుకే వచ్చే నెల 6న ప్రొఫెసర్ జయశంకర్ సర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో హైదరాబాదులో పదివేల మందిని బీసీలను సమీకరించి రిజర్వేషన్ మీద ఈ ప్రభుత్వం మొండి వైఖరిని ఎండగట్టేందుకు కవితమ్మ పిలుపునిచ్చిందని అందుకే ఆగస్టు 6న కవితమ్మ నాయకత్వంలో హైదరాబాదులో జరిగే బీసీ శంఖారావాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పదండి నియోజక వర్గం ఇంచార్జ్ మేకల తిరుపతి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షు రాలు అంకం శివరాణి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి శుభాకాంక్షలు శ్రీనివాస్, మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుడిగ పరుశరాములు గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆల్కలాంబ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ

కామారెడ్డి ప్రతినిధి జులై 7 (జనంసాక్షి) కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గడ్డం ఇందుప్రియ ఢిల్లీలోని ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆల్కలాంబ గారి నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, మహిళా సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విస్తృతంగా చర్చించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములను చేయడం, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా చేరవేయడంపై అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, పార్టీ బలోపేతం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.



## ఎస్ ఐ ఆర్ పై బిఆర్ఎస్ పార్టీ మీడియా సమావేశం

కామారెడ్డి ప్రతినిధి జులై7( జనం సాక్షి) మున్సిపల్ వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి మాట్లాడుతూ,ఎస్ ఐ ఆర్ పై అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇంటింటికి అధికారులు తిరుగుతూ ఓటర్ పత్రాలను పూరించాలి. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కంబాల రవి మాట్లాడుతూఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అధికారులు ఎక్కడ క్షేత్ర స్థాయిలో పని చేయడం లేదు. ప్రజలకు అవగాహన కల్పించకుండా ఎలిమినేషన్ పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. పత్రాలు పూరించడంలో ప్రజలకు చాలా సందేహాలు, అపోహలు వస్తున్నారు. ప్రజలకు వస్తున్న సందేహాలను అధికారులు తీర్చడం లేదు. బి ఎల్ ఓ లు ఎక్కడ సరిగ్గా పనిచేయడం లేదు. దొంగ ఓట్లను అరికట్టేందుకు ఇది మంచి అవకాశం కాబట్టి అధికారులు ప్రజలకు సరైన ఆవాహన కల్పించి పాత్రలను పూరించాలి. ఈ ప్రక్రియలో రెవెన్యూ అధికారులు, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ లు చొరవ చూపి ప్రజలకు అవగాహన కల్పించి పత్రాలు సరిగ్గా పూరించాలని కోరుతున్నాం. గతంలో ఉన్న దొంగ ఓట్ల వలన చాలా మంది నాయకుల గెలుపు, ఓటములు లోనయ్యారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి బి ఎల్ ఓ లను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వద్దకు పంపి పత్రాలు సరిగ్గా పూరించే విధంగా చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి స్వామి, మిర్జా హపీజ్ బేగ్, కో ఆప్షన్ నెంబర్ కుంభల రవి యాదవ్, మామిళ్ల లక్ష్మణ్, నర్సింలు,ఆజాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ముషీర్‌నగర్‌లో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు..

## సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు



సిరికొండ, జూలై 07 (జనం సాక్షి): నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం ముషీర్‌నగర్ గ్రామంలో బంజారా సమాజానికి చెందిన పవిత్రమైన సీత్లా పండుగను మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సీత్లా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. సీత్లా పండుగ బంజారా సమాజంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సంప్రదాయ పండుగగా భావిస్తారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో ఈ పండుగను నిర్వహిస్తూ, సీత్లా భవాని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. గ్రామ ప్రజలు, పశువులు, కుటుంబ సభ్యులు వ్యాధులు, అంటువ్యాధులు, కష్టాల నుంచి రక్షణ పొందాలని అమ్మవారిని వేడుకుంటారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. బంజారా మహిళలు, యువత సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని భక్తి గీతాలు ఆలపించగా, సంప్రదాయ నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలో భక్తిపారవశ్య వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాయక్ నౌసులాల్ నాయక్, భూపతి నాయక్, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ యువజన జనరల్ కార్యదర్శి గజల్ నాయక్, రవీందర్ నాయక్, దర్యా నాయక్, రామ్‌చందర్ నాయక్, హోంగార్డు సంతోష్ నాయక్, సురేష్ నాయక్, నితిన్ నాయక్, బిక్య పూజారి తదితరులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో 6.5 కిలోల అండాశయ కణితిని తొలగించిన వైద్యులు

**ఎల్లారెడ్డి( జనం సాక్షి ) జూలై 7:** ఎల్లారెడ్డిలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయ వంతం గా నిర్వహించారు. గండి మాసానిపేటకు చెందిన ఎరుపుల సావిత్రి, వయసు 45 సంవత్సరాలు, గత 6 నెలలుగా కడుపునొప్పితో బాధపడుతు 05/07/2026 న హాస్పిటల్‌కు రాగా అబ్డామిలన్ స్కాన్ చేయగా అండాశయంలో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించి అనంతరం సిటీ స్కాన్,రక్త పరీక్షలు చేసి నిర్ధారించారు. 06/7/2026న ఆపరేషన్ నిర్వహించి 6.5 కిలోల బరువున్న అండాశయ కణితి ని వైద్యులు తొలగించి ఆపరేషన్ విజయవంతమైందని, సావిత్రి ప్రస్తుతం కోలుకుంటున్నారని హాస్పిటల్ డాక్టర్లు తెలిపారు. ఇది ఆసుపత్రిలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద అండాశయ కణితి ఆపరేషన్లలో ఒకటి అని తెలిపారు.



## 100 శాతం ఉత్తీర్ణత సాధించిన జడ్పీహెచ్ఎస్ సిరికొండ ఉపాధ్యాయులకు ఎమ్మార్పీఎస్ ఘన సన్మానం

**సిరికొండ, జూలై 07 (జనం సాక్షి):** సిరికొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) గత పదో తరగతి వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, అదే పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలు పొందిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ (ఓఖీఖా) సిరికొండ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (హెచ్ఎం)తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం, ఆరుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం పాఠశాలకే కాకుండా సిరికొండ మండలానికి గర్వకారణమని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




## తాళ్ల రామడుగులో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం..

### పాల్గొన్న జిల్లా నాయకులు

**సిరికొండ, జూలై 07 (జనం సాక్షి):** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల పరిధిలోని తాళ్ల రామడుగు గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాదిగ దండోర జెండాను ఆవిష్కరించి, ఉద్యమ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని తెడ్డు చిన్న గంగాధర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నక్క రాజేందర్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ ఉపకులాల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక ఉద్యమ సంస్థ ఎమ్మార్పీఎస్ అని అన్నారు. మూడు దశాబ్దాలుగా ఉద్యమ నాయకులు, కార్యకర్తల త్యాగాల ఫలితంగానే ఎస్సీ ఏబీసీ వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఏబీసీ వర్గీకరణను అర్హులైన మాదిగ ఉపకులాల ప్రజలు పూర్తిగా వినియోగించుకొని విద్య, ఉద్యోగ రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ సిరికొండ మండల అధ్యక్షుడు మొట్టల దీపక్ మాదిగ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రతి గ్రామంలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసి, మాదిగ ఉపకులాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెడ్డు చిన్న గంగాధర్ మాదిగ, తాటిపల్లి గంగాధర్ మాదిగ, దర్శనం రాజలింగం మాదిగ, పత్రి గంగాధర్ మాదిగ, నక్క బాబు మాదిగ, తాటిపల్లి నాగేంద్ర మాదిగతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## గ్రామకొండాపూర్ గడ్డమీద తండాలో భక్తిశ్రద్ధలతో ఘనంగా శీతల పండుగ వేడుకలు

సిరికొండ జూలై 07 (జనం సాక్షి): సిరికొండ మండలంలోని గ్రామకొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డమీద తండాలో శీతల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండా ప్రజలు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శీతల మాతను దర్శించుకుని శుభాశీస్సులు పొందారు. పండుగ సందర్భంగా తండా అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, మహిళలు, యువకులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి గ్రామ ప్రజలందరూ సుఖశాంతులు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తండా నాయక్ గూగులోత్ బాలరాజ్, తండా కరోబారి బద్య, తండా పెద్దమనుషులు, తండా సర్పంచ్ రామ్ సింగ్, ఉప సర్పంచ్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన జన సమితి జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ నాయక్ మాట్లాడుతూ సిరికొండ మండల ప్రజలతో పాటు నిజామాబాద్ జిల్లా ప్రజలందరికీ శీతల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇటువంటి పండుగలను ఐకమత్యంతో నిర్వహిస్తూ భావితరాలకు వారసత్వంగా అందించాలని ఆయన పిలుపునిచ్చారు. వేడుకల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొని శీతల పండుగను విజయవంతం చేశారు.



# కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టి రైతులకు నీళ్ళు ఇవ్వాలి



**వెల్గటూర్,జూలై7(జనంసాక్షి):** వెల్గటూర్ మండల కేంద్రం లో మంగళ వారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చల్లూరి రామ్ చందర్ గౌడ్,పత్తి పాక వెంకటేష్ మాట్లాడుతూ రైతులను పట్టించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ రైతులను వ్యవసాయం చేసుకోకుండా అడ్డుకోవడం శోచనీయమన్నారు.వెంటనే కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టి రైతులకు సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ ల ద్వార మోటర్ లు ప్రారంబించి నీటిని తరలిస్తే కొన్ని లక్షల ఏకరాలు అయ కట్టు సాగులోకి వస్తుందన్నారు. కనీసం నారు మడికి కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతిసారి నీళ్ల విషయానికి వచ్చినప్పుడు మేడిగడ్డ పేరు చెప్పి చేతులు ధులుపు కోవడం అలవాటు అయిందన్నారు కేవలం ఒక పిల్లర్ కుంగడంతో కనీస మరమత్తులు చేయలేని స్థితి లో ప్రభుత్వం నడుస్తుంద న్నారు ప్రాజెక్ట్ లోఎలాంటి అవినీతి జరగ లేదు అని కోర్టు స్పష్టం చేసిందని, అలాగే ఎన్ డి ఎస్ ఏ సూ చించిన కూడా ఎల్ అండ్ టి యాజమాన్యం పనులు చేయ కుండా ఈ ప్రభుత్వం అడ్డుకుటుంద న్నారు.. మేడారం ప్రాజెక్ట్ నుండి లిఫ్ట్ పంప్ ఆన్ చేసి నీటిని విడుదల చేస్తే ఎండపల్లి, వెల్గటూర్ మండలంలోని గ్రామాలు పచ్చని పంటలతో విరజిల్లుతాయన్నారు.అలగే ఎస్ ఆర్ ఎస్ పి ద్వార నీటిని విడుదల చేసి జగదేవ్‌పేట జంగల్ నాల చెరువు నింపితే చుట్టు పక్కల గ్రామాల రైతులకు పంటలు పండించటానికి అనుకులంగా ఉంటుంద న్నారు. స్తంభంపెల్లి గ్రామం తో పాటు వెల్గటూర్ లిఫ్ట్ పనులనువెంటనే ప్రారంభిం చాలని గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్తంభంపెల్లి వెల్గటూర్ గ్రామాలకు రెండూ లిఫ్ట్ లు మంజూరు చేయడం జరిగిందనీ .కానీ ఈ ప్రభుత్వంలో లిఫ్ట్ పనులు ఆగిపోవడంతో వెంటనే ప్రారంభించాలని, అలాగే కాళేశ్వరం లో లింక్ 2 ద్వార రాజక్క పల్లి గ్రామం లో మేఘ కంపెనీ నిర్మాణం చేపట్టిన పనులు కూడా ఆగి పోవడం తో వెంటనే పనులు ప్రారంభించా లన్నారు. ఇప్పటికే రైతులు ధాన్యం కొనుగోలులో చాలా నష్టపోయారనీ మళ్లీ ఒకవైపు యూరియా యాప్ తో రైతులను ఇబ్బంది పెట్టడం బావ్యం కాదన్నారు . రైతు భీమా ప్రీమియం చెల్లించకపోవటం రైతు లకు శాపంగా మారిందన్నారు..ఈ కార్య క్రమం లో రామచందర్ గౌడ్ పత్తిపాక. వెంకటేష్, జూపాక. కుమార్ రంగు. తిరుపతి గాగిరెడ్డి. రాజేశ్వర్ రెడ్డి తిరుపతి బాలసాని . నాగుల. రమేష్ బందెల. నర్సయ్య ద్యావనపెల్లి. శివరాజంమెరుగు. అశోక్ అడ్డగట్ల. తిరుపతి ఎర్రోళ్ల. మహేష్ మల్యాల. అంజి భూపెల్లి. ప్రశాంత్ పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తూ పోలీసులపై దాడి చేసిన నిందితుల అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

### హుజురాబాద్ ఏసిపి మాధవి

**జమ్మికుంట, జూలై 7 (జనం సాక్షి):** జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు కొరపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ఆటంకం కల్పించి, అనంతరం ఓ వ్యక్తిపై దాడి చేసి అతని మోటార్‌సైకిల్‌ను బలవంతంగా అపహరించిన ఘటనను జమ్మికుంట పోలీసులు ఛేదించారు. మంగళవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో హుజరాబాద్ ఏసిపి మాధవి మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, అపహరించిన మోటార్‌సైకిల్‌తో పాటు నేరానికి ఉపయోగించిన మరో రెండు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకుందామన్నారు.అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తున్న నిందితులు చెక్‌పోస్ట్ కారణంగా తమ అక్రమ కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడిందనే ఉద్దేశ్యంతో జూలై 6 రాత్రి కొరపల్లి చెక్‌పోస్ట్ వద్దకు వెళ్లి విధుల్లో ఉన్న హోంగార్డు, ఏఆర్ కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగారని,ఈ ఘటనను వీడియో తీస్తున్న దొగ్గల రాజు అనే వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని అతన్ని వెంబడించిన నిందితులు వెంకటేశ్వర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో అడ్డగించి దాడి చేసి, అతని వద్ద ఉన్న మోటార్‌సైకిల్‌ను బలవంతంగా అపహరించి పరారయ్యారన్నారు. అనంతరం ఆ వాహనాన్ని విలాసాగర్ గ్రామ శివారులోని ఎస్టీ కాలనీ సమీపంలోని పొదల్లో వదిలివేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.ఈ నేపథ్యంలో తేదీ 07-07-2026 మంగళవారం ఉదయం జమ్మికుంట?కొరపల్లి రోడ్డులోని సైదాబాద్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా విచారణలో వారు తమ నేరాన్ని అంగీకరించారన్నారు.అరెస్టైన నిందితులు రాచపల్లి ప్రశాంత్. 27, రాచపల్లి సమ్మయ్య. 58, రాచపల్లి రాజు. 41 లు, వీరంతా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన వారని పోలీసులు తెలిపారు.నిందితుల సమాచారం మేరకు అపహరించబడిన మోటార్ సైకిల్ తో పాటు నేరానికి ఉపయోగించిన మరో రెండు మోటార్‌సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఏసిపి మాధవి తో పాటు సిఐ. రామకృష్ణ గౌడ్, ఎస్సైలు రమేష్, రవి, ఏఎస్ఐ సంపత్, హెడ్ కానిస్టేబుల్ యాకూబ్ తోపాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియలో నిరక్షరాస్యులకు తోడుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్

**సిరికొండ, జూలై 07 (జనంసాక్షి):** సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామ పంచాయతీలో ప్రత్యేక ఇంటింటి సర్వే (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ పాల్గొని గ్రామ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. కార్యక్రమంలో నిరక్షరాస్యులు, వృద్ధులు, స్వయంగా ఫారాలు నింపలేని వారికి ఎస్ఐఆర్ ఏనుమరేషన్ ఫారాలను నింపించి, అవసరమైన వివరాలను నమోదు చేయడంలో సహాయం చేశారు. అలాగే ప్రజల్లో ఉన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేస్తూ ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఖచ్చితంగా నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని అన్నారు. ఎవరూ ఈ అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు రైన్‌కోట్లు, హ్యాండ్ గ్లౌజ్‌ల పంపిణీ చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి ప్రతినిధి జూలై7 (జనం సాక్షి) జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రైన్‌కోట్లు, హ్యాండ్ గ్లౌజ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారు కార్మికులకు రక్షణ సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలకు నిరంతర పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం, భద్రత తమకు ఎంతో ముఖ్యమని అన్నారు. వర్షంలో విధులు నిర్వహించే సమయంలో వారికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించడం మున్సిపాలిటీ బాధ్యత అని పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆమె సూచించారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కాసార్ల గోదావరి స్వామి, కౌన్సిలర్స్ అఖిల, హఫీజ్, కమిషనర్ పర్వతాలు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## జనం సాక్షి ఎఫెక్ట్ ఒరిజినల్ లైసెన్స్ స్వాధీనం చేసుకున్న వ్యవసాయ శాఖ అధికారులు

**ముస్తాబాద్ జూలై 07 ( జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలోని వెంకటసాయి ఫర్టిలైజర్స్‌పై రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, జనం సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలోని వెంకటసాయి ఫర్టిలైజర్స్‌పై రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, జనం సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. యూరియా విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘించడం, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై తనిఖీలు నిర్వహించిన అధికారులు షాపుకు స్టాప్ సేల్' ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, దుకాణం యొక్క ఒరిజినల్ ఫర్టిలైజర్ లైసెన్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎరువుల విక్రయాలు చేపట్టరాదని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. రైతుల ఫిర్యాదులు, జనం సాక్షి కథనం నేపథ్యంలో అధికారులు వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగించాలని మండల రైతులు జనం సాక్షి పత్రిక యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మెడికల్ కళాశాల ముందుఏ ఐ టి యు సి ధర్నా




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 07 జనంసాక్షి:** తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోమెడికల్ కళాశాల ముందు ధర్నా నిర్వహించి ఏ డి రమాదేవికి వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా ంమెజఅ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ సిబ్బందికి సంబంధించిన వేతన సవరణ ఒప్పందం కాల పరిమితి ముగిసి సంవత్సరం అవుతున్న ఇప్పటికీ వేతనాలు పెరగకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వెంటనే కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడంతో పాటు పిఆర్సి ప్రకటించి కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రస్తుతం కార్మికులపై పని భారం పెరుగుతున్నందున కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 23 జాతీయ, పండుగ, అర్జీత సెలవులు ఇవ్వాలనీ, ఈ నెల 9న కోటిలోని డీఎంఈ కార్యాలయం ముట్టడి ఉన్నదని అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే సమ్మె నిర్వహించక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్, యూనియన్ కోశాధికారి భాగ్యలక్ష్మి, నాయకులు కవిత, స్వరూప, భారతి, కవిత, వెంకటేష్, శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీ 4% రిజర్వేషన్ వచ్చి నేటికీ 21 సంవత్సరాలు

## ఇది వైయస్ రాజశేఖర్ రెడ్డి ,మహమ్మద్ ఆలి షబ్బీర్ కృషి ఫలితం



**కామారెడ్డి ప్రతినిధి జులై 7 (జనంసాక్షి)**
ఎందరో పేద మైనార్టీ విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపిన రోజు ప్రస్తుతం ఇది కోర్టులో ఉన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కులగనన చేసి దీన్ని మరింత బలోపేతం చేశారు.యావత్ మైనార్టీ మరియు ముస్లిం వర్గాల ఆశాజ్యోతి మహమ్మద్ అలీ షబ్బీర్ గారి మేలు ముస్లిం మరియు మైనార్టీ ల జీవితాలలో కలికాలం నిలిచిపోతుంది. 7 జూలై, కేవలం ఒక తేదీ మాత్రమే కాదు. ఇది లక్షలాది మంది పేద ముస్లింల భవిష్యత్తును మార్చిన ఒక చారిత్రాత్మక నిర్ణయానికి గుర్తు. సమాజంలో వెనుకబడిన వర్గాల పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఫార్మసిస్టులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు గౌరవప్రదమైన పౌరులుగా ఎదగడానికి ఈ నిర్ణయం ఎంతో దోహదపడింది.తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలోని పేద ముస్లింల కోసం 4 శాతం రిజర్వేషన్లు కేవలం ఒక ప్రభుత్వ పాలసీ మాత్రమే కాదు, అది ఆశ, విద్య, ఉపాధి మరియు ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ పోరాటం 2004లో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంతో ప్రారంభమైంది.అనేక చట్టపరమైన అడ్డంకులు ఎదురై, రిజర్వేషన్లు తాత్కాలికంగా నిలిచిపోయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేయలేదు. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వం మరియు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిరంతర కృషి ఫలితంగా, ముస్లింలలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను ఃఅ-ఇ కేటగిరీలో చేర్చి, 4 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. 7 జూలై 2007న, నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నంబర్ 23ని విడుదల చేసింది. ఆ రోజే పేద ముస్లింల విద్య, ఉపాధి రంగాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. ఈ నిర్ణయం కేవలం కాగితాలకే పరిమితం కాలేదు, వేలాది కుటుంబాల జీవితాలలో వెలుగులు నింపింది. తమ పిల్లలకు ఉన్నత చదువులు చదివించాలని కలలు కంటూ, ఆర్థిక స్తోమత లేని తల్లిదండ్రులకు ఇది ఎంతో అండగా నిలిచింది. ప్రతిభ ఉండి కూడా అవకాశాలు లేని యువతకు, మెడికల్, ఇంజనీరింగ్, ఫార్మసీ, లా వంటి ప్రొఫెషనల్ కోర్సులు కలగా భావించిన కుటుంబాలకు ఈ రిజర్వేషన్ ఒక వరమైంది.గడిచిన దాదాపు 25 సంవత్సరాల ప్రయాణంలో, చట్టపరమైన సవాళ్లు ఎదురైనప్పటికీ, ఈ రిజర్వేషన్ల ద్వారా సుమారు 21 లక్షల మంది పేద ముస్లింలు ప్రయోజనం పొందారు. ఎన్నో కుటుంబాల్లో మొదటి డాక్టర్, మొదటి ప్రభుత్వ ఉద్యోగి, మొదటిసారి ప్రొఫెషనల్ కాలేజీలో అడుగుపెట్టిన విద్యార్థులు ఈ రిజర్వేషన్ల వల్లే సాధ్యమయ్యారు. తమ పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో ఈ 4 శాతం రిజర్వేషన్లు నింపాయి.ఈ రిజర్వేషన్లకు అనేక చట్టపరమైన సవాళ్లు ఎదురైనప్పటికీ, 2010లో సుప్రీం కోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉపశమనంతో, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో ఈ రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. అయితే, పేద ముస్లింల వెనుకబాటుతనానికి సంబంధించి బలమైన, శాస్త్రీయమైన గణాంకాలు ఉన్నాయా అనే ప్రశ్న ఎప్పుడూ ఉండేది.నేడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రశ్నకు బలమైన సమాధానం ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుల సర్వే నిర్వహించి, పేద ముస్లింల సామాజిక, విద్యా, ఆర్థిక మరియు ఉపాధి స్థితిగతులను ప్రభుత్వ గణాంకాల రూపంలో సేకరించింది. ఈ సర్వే ద్వారా తెలంగాణలో ఃఅ-ఇ ముస్లింల జనాభా 10 శాతానికి పైగా ఉందని నిరూపితమైంది. ఇది కేవలం ఒక సర్వే మాత్రమే కాదు, 4 శాతం ముస్లిం రిజర్వేషన్లను చట్టపరంగా, రాజ్యాంగపరంగా మరింత బలోపేతం చేసే చారిత్రాత్మక అడుగు.డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, మొహమ్మద్ అలీ షబ్బీర్ ఈ విధానాన్ని నిజం చేయడంలో, కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రిజర్వేషన్లకు మరింత బలమైన పునాదిని అందించి, రాబోయే తరాల హక్కులను భద్రపరిచారు.ప్రభుత్వంలో నిజాయితీ, బలమైన నాయకత్వం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత ఉంటే, వెనుకబడిన వర్గాల జీవితాలను మార్చవచ్చని 7 జూలై మనకు గుర్తు చేస్తుంది.

# మేఘ్య నాయక్ తాండలో ఘనంగా గిరిజనుల శీతల పండగ

ఇందల్వాయి(జనం సాక్షి)



ఇందల్వాయి మండల కేంద్రంలో ని మేఘన తండా గ్రామంలో గిరిజనులు శీతల పండగని ఘనంగా నిర్వహించారు అనంతరం నృత్యాలతో ఊరేగింపుగా తరలివెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా గురించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలకు అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండేలా దీవించాలని కోరామని తెలిపారు. ప్రతి సంవత్సరం జరుపుకునే శీతాల పండుగను ఎంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తాండ పెద్ద మనుషులు గ్రామస్తులు తెలిపారు. మేఘన ఏప్తాండ సర్పంచ్ కాత్రావత్ మోతిలాల్, ఉప సర్పంచ్ సోమ్లా నాయక్,తాండ పెద్ద మనుషులు భాబ్యా నాయక్ ,సదర్ నాయక్, కారోబాదు నేనే నాయక్ ,రాజు,లలిత,గణేష్, మోహన్, లక్ష్మీ చాంగ్ దరి సింగ్ మాజీ ఎంపీపీ పూర్య నాయక్ సిసి ఉదయ్,సర్దార్ నాయక్,కిషన్ నాయక్ సర్దార్ సింగ్ నాయక్,గంగాధర్,రవీందర్,గిరిజన మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభావిత గ్రామాలలో పర్యావరణ పరిరక్షణ పనుల పరిశీలన సింగరేణి డాక్యుమెంటరీ తయారీ

రామగిరి జనం సాక్షి :01
ఆర్జీ-3 డివిజన్ లోని ప్రభావిత గ్రామాలలో పర్యావరణ పరిరక్షణ పనులను మంగళవారం అధికారుల బృందం పరిశీలించింది. ఆర్జీ-3 ఎన్విరాన్మెంట్ ఏజీఎం పార్థిరెడ్డి రాజిరెడ్డి, ఓసీపీ-1 ఏజీఎం కొలగూర కిషన్, అడిషనల్ మేనేజర్ కోలా శ్రీనివాస్, కార్పొరేట్ అడిషనల్ మేనేజర్లు టాకిరి శంకర్, వేముల తిరుపతి, డైరెక్టర్ విశాల్ లు పర్యటించారు. రత్నాపూర్, పన్నూరు, జూలపల్లి, ములకలపల్లి,న్ లధ్నాపూర్, సీ-5 క్యాంపులలోకి వెళ్లి అక్కడ స్థితిగతులను, సింగరేణి నిధులతో జరుగుతున్న అభివృద్ధిపనులను వీడియా రూపంలో తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమా పీవీ రావు,చిందం మహేష్, మాజీ ఎంపీటీసీ ధర్మల సంపత్,బాద్రాపు ప్రశాంత్,సందేవెన కుమార్,పబ్బా మొగిలి,సోమారపు కనకయ్య, భోగే సతీష్, జక్కుల రాజయ్య పాల్గొన్నారు.

# సేవలకు పదవీ విరమణ మాత్రమే - వ్యక్తిత్వానికి కాదు

- ◆**రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్..**
- ◆**ఇరిగేషన్ ఇంజనీర్ రైతు ఆశలను ప్రవహింపజేసే మహోన్నత శిల్పి..**
- ◆**జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి..**




**కరీంనగర్ బ్యూరో, జులై 7 (జనంసాక్షి) :**
నీటి పారుదల శాఖ సూపరింటెండెంట్, ఇంజనీర్‌గా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన చొల్లేటి బుచ్చిరెడ్డి సన్మాన సభ వి. కన్వెన్షన్ కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉద్యోగుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... చొల్లేటి బుచ్చిరెడ్డి ఉద్యోగానికి మాత్రమే పదవీ విరమణ పొందారని, వారి సేవా తపనకు, నిజాయితీకి, మానవీయ విలువలకు పదవీ విరమణ ఉండదన్నారు. పదవీ విరమణ వేడుకలో తల్లిదండ్రులు, బంధువులను సంప్రదాయబద్ధంగా సన్మానించడం ద్వారా కుటుంబ విలువలు, భారతీయ సంస్కృతిని చాటిచెప్పిన ఆదర్శ వ్యక్తిగా నిలిచారని కొనియాడారు. జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్‌జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఇరిగేషన్ ఇంజనీర్ కేవలం కాలువలు నిర్మించే అధికారి కాదని, రైతు ఆశలను సాకారం చేసి వేలాది కుటుంబాల జీవితాల్లో సంతోషాన్ని నింపే మహోన్నత శిల్పి అన్నారు. డాక్టర్ ఒక మనిషి ప్రాణాన్ని కాపాడితే, ఇరిగేషన్ ఇంజనీర్ వేలాది రైతు కుటుంబాల జీవనాధారాన్ని కాపాడుతాడని పేర్కొన్నారు. చొల్లేటి బుచ్చిరెడ్డి సౌమ్య స్వభావి, ఆజాతశత్రువు, కల్మషం లేని వ్యక్తిగా ఉద్యోగుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, పదవీ విరమణ ఉద్యోగానికే తప్ప వారి సేవలకు, వ్యక్తిత్వానికి కాదని, వారి జీవితం ప్రతి ఉద్యోగికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు, కన్వీనర్, టీజీవో జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్ గౌడ్, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గంగారపు రమేష్, సర్దార్ హరిమేందర్ సింగ్, గూడ ప్రభాకర్ రెడ్డి, మామిడి రమేష్, దేవానంద్, సమరసేన్, అభినవ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పోలు కిషన్ నాగరాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉద్యోగులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

## బాధితుడికి న్యాయం చేయాలని దళిత సంఘం డిమాండ్

**రామగిరి జనంసాక్షి :**



రామగిరి మండలం రత్నపూర్ లో గత నెల 30వ తేదీన మెట్టు రవి కి జరిగిన ప్రమాదం ముమ్మాటికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని రత్నాపూర్ కు చెందిన దళిత సంఘం నాయకులు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలో వీధి దీపాలు అమర్చే ముందు మెట్టు రవి ముందస్తుగానే ఏఎల్ఎం తిప్పిరిశెట్టి రమేష్ కు సమాచారం ఇచ్చిన తర్వాతనే స్తంభం ఎక్కటం జరిగిందని, స్తంభానికి 11కేవీ విద్యుత్ సరఫరా ఉన్న విషయం ఏఎల్ఎం సూచించకపోవటం వల్లనే అతను విద్యుత్ అఘాదానికి లోనయ్యాడని వారు అన్నారు. ఈ ఘటన మీద ఎలాంటి విచారణ జరపకుండానే ఏఈ మహేందర్ రెడ్డి ఈ ప్రమాదం కు ఎలాంటి బాధ్యత లేదని స్టేట్మెంట్ ఇవ్వటం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని వారు అన్నారు. కొందరు నాయకులు గ్రామ సర్పంచ్, పాలక వర్గం పైన బురద చల్లటం పనిగా పెట్టుకున్నారని, వీలైతే బాధితుడికి ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ముడుసు నర్సయ్య, కండె కిష్టయ్య, బెజ్జాల రాములు,మన్నాలా రాహుల్, కొవ్వూరి సురేష్, లక్కీ తిరుపతి,మన్నాలా రమేష్, మన్నాలా సతీష్, బందెల అఖిల్, కండె భూమేష్, తోగరు అఖిల్ వర్మ,బోగి సతీష్, వోరెం అనిల్, మన్నాల సమ్మయ్య, పొనగంటి రాజయ్య, బెజ్జాల సంజీవ్, బందెల తేజ, బెజ్జాల ఓమ్ ప్రకాష్, మద్దెల జగదీష్ లు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి మామిడి వర్క్ షాప్



**మేడిపల్లి,జూలై 7 (జనంసాక్షి):**

జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీమతి కే. లతా ఆధ్వర్యంలో రెండవ రోజు మామిడి పైన జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా మామిడి లో అధిక దిగుబడులు పొందడానికి మామిడి పంట కోత అనంతరం 15 రోజులు విరామం ఇచ్చి కొమ్మ కత్తిరింపులు జులై చివరి వరకు చేసుకోవచ్చని సూచించారు.

కత్తిరింపులు గొడ్డలి, కత్తులతో కాకుండా రంపం తో మాత్రమే కత్తిరింపులు చేసుకోవాలి,కత్తిరింపుల తర్వాత బో ర్డో పేస్ట్ ను కత్తిరింపుల మీద పూయాలి, తరువాత క్లోరోపైరిపాస్ 2 ఎంఎల్ ఒక లీటరు నీటికి చొప్పున కలుపుకుని కాండం మీద పిచికారి చేయడం ద్వారా కాండం మీద దాకున్న హోపర్స్ చనిపోవడం జరుగుతుంది అని సూచించారు.అలాగే ఆర్ ఏ ఆర్ ఎస్, పొలాస శాస్త్రవేత్త శ్రీమతి కే. స్వాతి మామిడి తోటలో కొమ్మ కత్తిరింపులను ఆచరణాత్మకంగా నాగిరెడ్డి శ్రీనివాస్ తోటలో కొమ్మలు కత్తిరించి చూపించడం జరిగింది.అలాగే కత్తిరింపుల తర్వాతనీటి యాజమాన్యం,ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.

**నీటి యాజమాన్యం**

బిందు సేద్యం తో నీటి తడులు ఇవ్వాలి,ప్రతి చెట్టుకు ఒకటి గాని రెండు డ్రిప్ లైన్లు చెట్టు నుండి 5 పిట్ల దూరంలో అమర్చాలి, ప్రతి చెట్టుకు 8 లీటర్ల డ్రిప్పర్లు 6-8 అమర్చాలి, డ్రిప్ లైన్ లు ఎటు కదలకుండా 6- 8 ఎం ఎం జి ఎల్ వైర్ యు ఆకారంలో అమర్చాలి,

ప్రతి రోజు 2 గంటలు నీరు పెట్టాలి,నీటి తడులు అక్టోబరు చివరి వరకు ఇవ్వాలి,నవంబర్ నుండి నీటి తడులు ఆపాలి, తిరిగి జనవరి 15 నుండి నీటి తడులు ఇవ్వాలి, ఏప్రిల్ 30 వరకు కానీ కోత కి 10 రోజుల ముందు వరకు నీటి తడులు ఇవ్వాలి,

బిందూసేద్యం లేనివారి కాలువల ద్వారా డబుల్ రింగ్ పద్ధతి లో 1.5 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు.

**ఎరువుల యాజమాన్యం**

జూన్ జులై లో 1 కిలో యూరియా 1 కిలో పోటాష్ వేసుకోవాలి,సెప్టెంబర్ మాసం లో జింక్1 గ్రామ్ +బోరన్ 1.5 గ్రామ్ లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి, నవంబర్ లో 13:0:45 ని 10 గ్రాములు మరియు బోరన్ 1.5 గ్రామ్ కలిపి పిచికారీ చెయ్యాలి, మార్చి లో అరకిలో యూరియా అరకిలో పోటాష్ మొక్కకు వేయాలి, మరియు 13:0:45 ని 100 గ్రాములు వేసుకోవాలి,

**తెగుళ్ళ యాజమాన్యం**

డిశంబర్ 4 వ వారంలో తేనె మంచు పురుగు , బూడిద తెగులు రాకుండా ముందు జాగ్రత్తగా 200 లీటర్ల నీటిలో 400 ఎం ఎల్ ప్రొఫైనోపాస్ , 600 గ్రాముల తడి గంధకం, 100 ఎం ఎల్ ఇండిట్రాన్ కలిపి పిచికారి చేయాలి, పూత రావడానికి రైతు సోదరులు వాడే కాల్తార్ 10 లీటర్ల నీటికి 20 ఎం ఎల్ కలిపి చెట్టు కాండం దగ్గర నుండి 2 పిట్ల దూరంలో 1.5 పీట్ లోతు గుంతలు 10 తీసి గుంతకు ఒకటికి లీటరు చొప్పున ఆగస్టు లోపు పోయాలి, ఉద్యాన శాఖ అమలు చేయుచున్న అన్ని రాయితీ పథకాలు వివరించారు. తొంబర్రావుపేట గ్రామ సర్పంచ్ నల్ల గంగారెడ్డి రైతులను ఉద్యాన పంటలతో పంట మార్పిడి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తీరణ అధికారులు అనిల్ కుమార్, అనిల్, శ్రీలత, డ్రిప్ సిబ్బంది మేడిపల్లి మండలం నుండి విచ్చేసిన రైతులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# వన మహోత్సవం కార్యక్రమం

గంభీరావుపేట జూలై 07 (జనం సాక్షి);

రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “వన మహోత్సవం” కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారంగా ప్రతి సంవత్సరం జూలై మొదటి వారంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్.ప్రొఫెసర్. వి.విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యతను మరియు జీవవైవిద్యాన్ని పరిరక్షించాలని హితవు పలికారు. కళాశాల ఆవరణములో వృక్ష శాస్త్ర అధ్యాపకులు సూచరణ్ సౌజన్యంతో 30 రకాల మొక్కలను నాటారు. అందులో కొన్ని పూల మొక్కలు మరికొన్ని ఔషధ మొక్కలను కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు కలిసిమొక్కలను నాటడం జరిగింది.

ఈ వన మహోత్సవ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఆంజనేయులు,పాక ధర్మపురి,శ్రావణ్ కుమార్, ఆది విష్ణు, వి వాణి, కెవి.బిక్షమయ్య, బి.శ్రీనివాస్, మనోహర్,కృష్ణ ప్రసాద్, మహేష్,భార్గవి, దీపిక తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ భూమి కబ్జా గురవుతుంది



**ముస్తాబాద్ జులై 07 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం చికోడు గ్రామ శివారులో ప్రభుత్వ రెవెన్యూ భూమిలో పోతిరెడ్డి మల్లయ్య సన్నా భూమయ్య . జెసిపి తీసుకొచ్చి అచ్చుకట్టుకుంటునరు సాగు చేసుకుంటున్న గతంలో కూడా . మూడు ఎకరాలు అచ్చు కట్టినాడు సాగు చేసినాడు ఇతను ఏకంగా జెసిబి పెట్టి సాగు చేస్తున్నాడు, సర్వేనెంబర్ 308, 309, 310, 311, 312, 314, 315 ,20 ఎకరాలకు గురి అయినది అక్రమానకు చిన్ని నరసింహారెడ్డి మూడు ఎకరాలు అక్రమం చేసుకున్నాడు ఈ భూమిలో ప్రభుత్వ టేకు చెట్లు ఉండెను మొత్తం పోతిరెడ్డి మల్లయ్య టేకు చెట్లు కొట్టిన గాని ఫారెస్ట్ అధికారులు పట్టించుకోలేదు, అధికారులు ప్రభుత్వ రెవెన్యూ భూములను కాపాడీ ఈ జెసి పై పోతిరెడ్డి మల్లయ్య పై చట్టపరమైన చర్యలు చేయాలని కొంపెల్లి శ్రీనివాస్ ఆరోపణ చేస్తున్నారు.

# బోగస్ ఓటర్లను తొలగించేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియ

## జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరుటూరి సత్యనారాయణ



**ఎడపల్లి, జూలై 7 ( జనంసాక్షి ) :**

బోగస్ ఓటర్లను తొలగించడంతో పాటు అర్హులైన ఓటర్లకు ఓటు హక్కు కల్పించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు పాల్గొని తమ ఫారాలను బిఎల్ఓలకు అందించాలని జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరుటూరి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం తనతో పాటు మరో ఇన్చార్జి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈరంటి లింగంతో కలిసి తమకు కేటాయించిన గ్రామాలలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కరటూరి సత్యనారాయణ మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అర్హులైన వారి ఓటు పోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తమకు కేటాయించిన తమకు కేటాయించిన పది బూతులలో 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ నమోదు కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రజలు అపోహలకు తావివ్వకుండా తమ వివరాలను నిర్భయంగా ఎస్ఐఆర్ ఫామ్ లలో నింపి బిఎల్ఓలకు అందించాలని ఆయన అన్నారు. తప్పుడు వివరాలు నమోదు చేసిన, రెండు ఓట్లు కలిగి ఉన్న వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని అందువల్ల ప్రజలు నిజాయితీతో తమ వివరాలను అందించాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం నమోదు అయ్యేందుకు ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో ఎస్ఐఆర్ సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరుటూరి సత్యనారాయణ కోరారు.

# సమాజ సేవలో టీజీ ఎన్పీడీసీఎల్ చారిటబుల్ ట్రస్ట్



**బోధన్, జూలై 7 ( జనంసాక్షి ) :**

ఎన్పీడీసీఎల్ ఉద్యోగస్తులు ప్రతి నెల టీజీ ఎంపీడీసీఎల్ చారిటబుల్ ట్రస్ట్ వారి జీతాల నుంచి కాంట్రిబ్యూషన్ చేస్తూ గత సంవత్సరం నుంచి నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ఆర్థిక చేయూతను ప్రతినెల 20వేల చొప్పున ఒక సంస్థకు సంవత్సర కాలం అందజేస్తుంది. తెలంగాణ ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్పీడీసీఎల్ కంపెనీ ఈ సంవత్సరం 11 సంస్థలకు ఇవ్వడానికి నిర్ణయించింది. దాంట్లో భాగంగా మంగళవారం నిజామాబాద్ జిల్లాలో కోటగిరి మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామంలోని గుమ్మడి ఫౌండేషన్ ఎన్జీవో కు సంవత్సర కాలం పాటు ప్రతి నెల 20వేల రూపాయలను చెక్కు ద్వారా నిజామాబాద్ జిల్లా ఎస్ఈ పివి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో చెక్కును గుమ్మడి ఫౌండేషన్ ప్రతినిధికి అందించారు. గుమ్మడి ఫౌండేషన్ అనాధ బాలలకు చేయూతను అందజేస్తున్నందుకు వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ ఆపరేషన్ బోధన్ ఎండి ముక్తార్, డిఈ టెక్నికల్ వెంకటరమణ, తోట రాజశేఖర్ ఏడిఈ, వివిధ సంఘాల ప్రతినిధులు రాజేందర్ గౌడ్, వేణుగోపాల్, గంగారాం నాయక్, సురేష్ కుమార్, స్థానిక ఏఈ బుజ్జి బాబు, గుమ్మడి ఫౌండేషన్ బాల ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రేణుకఎల్లమ్మ జమదగ్నిలతో అంగరంగ వైభవంగ కళ్యాణ మహోత్సవం

**.. గ్రామంలో ఎక్కడ చూసిన ఎల్లమ్మ నామస్మరణంతో మార్మోగిన ప్రాంగానం**

ఇందల్వాయి మండల కేంద్రంలో రేణుక ఒక ఎల్లమ్మ బోనాల ఊరోగింపుతో ఊరురంతా రేణుక పుట్ట ఎల్లమ్మ నామస్మరణతో మార్మోగిపోయింది. ఇందల్వాయి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత ఆరు రోజులుగా శ్రీ రేణుక పుట్ట ఎల్లమ్మ ఎల్లమ్మ ప్రతిష్టాపన నేపథ్యంలో గత వారం రోజులుగా భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ రేణుక ఎల్లమ్మ మాత దేవిని కోరినట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు గ్రామ ఉపసర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, భవానిపేట గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, ప్రసాద్ గౌడ్ గంగాధర్ గౌడ్, కామన్ గౌడ్, నారా గౌడ్, దాసు శ్రీనివాస్ గౌడ్, కోరట్పల్లి ఆనంద్, కిరణ్ కుమార్,గౌడ్ మోహన్ గౌడ్,,కన్నయ్య గౌడ, గౌడ సంఘ సభ్యులు,మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ చైర్మన్ గా రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
2026?27 సంవత్సరానికి తెలంగాణ శాసనసభ, శాసనమండలి కమిటీల చైర్మన్లు, సభ్యులను కాంగ్రెస్ ప్రకటించింది.తెలంగాణ శాసనసభ, శాసనమండలి, సంవత్సరానికి ఉమ్మడి కమిటీలు, సంక్షేమ కమిటీలు, శాసనసభ కమిటీలు, శాసనమండలి కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నామినేట్ చేస్తూ తెలంగాణ లెజిస్లేచర్ బులెటిన్ విడుదల చేసింది. వివిధ కమిటీలకు చైర్మన్ల నియామకంతో పాటు సభ్యుల జాబితాను అధికారికంగా ప్రకటించారు. అందులో భాగంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ను వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ చైర్మన్ గా నియమించారు. ఆయన ఎంపిక పట్ల అభిమానులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# సర్ ప్రక్రియ గడువును మరో నెల రోజులు పొడిగించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్, జూలై 7 (జనంసాక్షి)**
రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటర్ల ఎన్యుమరేషన్ (సర్) ప్రక్రియ గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కరీంనగర్ జిల్లా కమిటీ ఎన్నికల కమిషన్‌ను కోరింది. ఈ మేరకు సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ఓటర్ల ఎన్యుమరేషన్ ప్రక్రియలో తీవ్ర జాప్యం, గందరగోళం నెలకొన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు సగం మంది ఓటర్లకూ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో ప్రజలు ఈ ప్రక్రియపై దృష్టి సారించడం కష్టంగా మారిందని అన్నారు. గ్రామస్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓటర్లలో ఉన్న అపోహలను తొలగించాలని, ప్రక్రియను మరింత సరళతరం చేయాలని కోరారు.అందువల్ల ప్రస్తుతం కొనసాగుతున్న సర్ ప్రక్రియ గడువును మరో నెల రోజుల పాటు పొడిగించి, ఆగస్టు 30 వరకు అవకాశం కల్పించాలని ఎన్నికల కమిషన్‌ను సీపీఎం జిల్లా కమిటీ తరఫున మిల్కూరి వాసుదేవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గుండెపోటుతో మంథని సింగిల్ విండో సీఈవో మృతి

**మంథని , జూలై 7, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) మామిడాల అశోక్ (48) గుండెపోటుతో ఆకస్మికంగా మంగళవారం మృతి చెందారు. మంగళవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో అశోక్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కార్యాలయం సిబ్బంది మంథనిలోని ఓ



ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆయన మృతి చెందారు. మామిడాల అశోక్ 2009 సంవత్సరం నుంచి మంథని సింగిల్ విండో కార్యాలయంలో సేవలందిస్తూ ఇటీవల ముఖ్య కార్యనిర్వహణ అధికారి గా పదోన్నతి పొందారు. అశోక్ స్వగ్రామం పోత్కపల్లి. ప్రస్తుతం ఉద్యోగరీత్యా మంథనిలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అశోక్ ఆకస్మిక మృతి పట్ల మంథని సింగిల్ విండో అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు, సంఘం ఉద్యోగులు, తీవ్రగ్ర్భ్భాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు .

# దోస్త్-2026 డిగ్రీ ప్రవేశాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల

**కరీంనగర్ టౌన్, జూలై 7, ( జనంసాక్షి)**
దోస్త్?2026 డిగ్రీ ప్రవేశాల్లో కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించింది. మూడు విడతల దోస్త్ కౌన్సెలింగ్ అనంతరం మొత్తం 1,561 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందడంతో రాష్ట్రంలో అత్యధిక అడ్మిషన్లు నమోదు చేసిన కళాశాలగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు.మంగళవారం అడ్మిషన్స్ కమిటీ కోఆర్డినేటర్, కళాశాల విద్యా జేఏసీ చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. రామకృష్ణలతో కలిసి విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం కళాశాలకు గర్వకారణమని, దీనికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అందరి కృషి కారణమని పేర్కొన్నారు.ఇంకా కళాశాలలో పరిమిత సంఖ్యలో సీట్లు ఖాళీగా ఉన్నాయని, వాటిని దోస్త్ స్పెషల్ ఫేజ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. స్పెషల్ ఫేజ్ షెడ్యూల్‌ను దోస్త్ అధికారులు త్వరలో ప్రకటించనున్నందున, ఇప్పటివరకు సీట్లు పొందని లేదా అడ్మిషన్ పూర్తి చేసుకోలేని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఇప్పటికే అడ్మిషన్ పొందిన విద్యార్థులు తమ కోర్సులను కళాశాల స్థాయిలో మార్చుకునేందుకు దోస్త్ ఇంట్రా-కాలేజ్ ఫేజ్ షెడ్యూల్ విడుదలైనట్లు తెలిపారు. జూలై 10 నుంచి 13 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్ల ద్వారా కోర్సుల మార్పు కోసం ఎంపికలు నమోదు చేసుకోవచ్చని, జూలై 14న అలాట్‌మెంట్ జాబితా విడుదల కానుందని వివరించారు.రాష్ట్ర స్థాయిలో అత్యధిక అడ్మిషన్లతో ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ పి. నితిన్, టి. రాజయ్య,



కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ హర్జ్యోత్ కౌర్, అటానమస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ప్రిన్సిపాల్‌ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## త్వరలోనే తెలంగాణ పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్

**❑సువర్ణ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి...**

**❑ మండలం నుండి అధిక సంఖ్యలో పోలీస్ ఉద్యోగాలు సాధించాలి..**

**❑ యువతకు చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ పిలుపు**

**చిగురుమామిడి జులై 07(జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం త్వరలో పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో చిగురుమామిడి మండలానికి చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ పిలుపునిచ్చారు.పోలీస్ ఉద్యోగం అనేది గౌరవప్రదమైన ప్రభుత్వ ఉద్యోగమే కాకుండా సమాజ సేవ చేసే గొప్ప అవకాశమని,ఆసక్తి గల అభ్యర్థులు ఇప్పటి నుంచే శారీరక



దారుఢ్యం,పరుగుపందెం, లిఖిత పరీక్షల కోసం క్రమశిక్షణతో సన్నద్ధం కావాలన్నారు.అధికారిక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అందులో పేర్కొన్న అర్హతలు,నిబంధనలు, దరఖాస్తు విధానాన్ని అనుసరించి దరఖాస్తు చేసుకోవాలని,చిగురుమామిడి మండలానికి చెందిన పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులకు అవసరమైన సలహాలు,సూచనలు,పరీక్షలపై మార్గదర్శకత్వం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎస్సై చెప్పారు.ఆసక్తి ఉన్న యువత ఎలాంటి సందేహాలైనా తనను నేరుగా సంప్రదించవచ్చని,చిగురుమామిడి మండలం నుంచి అధిక సంఖ్యలో యువత తెలంగాణ పోలీసు శాఖలో ఎంపికై ప్రజాసేవలో భాగస్వాములు కావాలని హృదయపూర్వకంగా కోరుతున్నట్లు చెప్పారు.

## పోచారం గ్రామంలో మొక్కలు నాటిన పాలకవర్గ సభ్యులు

**ఎడపల్లి, జూలై 7 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో హరితహారంలో భాగంగా మంగళవారం గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయని అందువల్ల ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రస్తుతం వాతావరణంలో జరుగుతున్న మార్పులకు మొక్కల శాతం తగ్గడమే అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ఆమె కోరారు. వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు మొక్కలను విరివిగా నాటడం వల్ల సాధ్యపడుతుందని అయితే మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత సైతం ప్రతి ఒక్కరు తీసుకోవాలని సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ తో పాటు ఉప సర్పంచ్ జక్కు పూజిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మ, వార్డు సభ్యులు కోల సుధాకర్, వాయు కుమార్, నీరడి రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్ర ప్రకాష్, ఉపాధి కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సొంతింటి కళ చిరకాల స్వప్నం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### ముఖ్యఅతిథిగా: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి

భిక్కనూరు జూలై 07 ( జనం సాక్షి )
భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంకింద నిర్మించిన నూతన గృహానికి మంగళవారం ఘనంగా గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు.అనంతరం గృహ యజమానులకు పట్టు వస్త్రాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతిపేద, మధ్యతరగతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగన్న గారి నరేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్,డీసీసీ కార్యదర్శి రాజబాబు గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జీవన్, ఉపసర్పంచ్ ప్రకాష్,మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమత సత్యం,ఆలయ కమిటీ డైరెక్టర్ కార్తీక్,నర్సింలు,రామస్వామి, బాలన్న,బాబు ఆనంద్,రవి, అనిల్, బన్నీతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణం ప్రారంభం.. ఆనందంలో గ్రామస్తులు

**పెద్ద కొడప్గల్ జూలై 07 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని చింతల్వాడిలో మంగళవారం ఆర్డీవో రవీందర్ రెడ్డి నూతన చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించారు. రేషన్ పంపిణీ పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు గ్రామంలో రేషన్ పంపిణీ జరగలేదని, సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలోని బాబుల్ గావ్ గ్రామానికి వెళ్లి తెచ్చుకునే వాళ్లమని, నేడు గ్రామంలోనే రేషన్ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు గ్రామస్తులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, సర్పంచ్లు రవి, బాలాజీ రావు పటేల్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో రిక్షాల్లో విద్యార్థుల అధిక లోడింగ్‌పై ప్రత్యేక తనిఖీలు

### విద్యార్థుల భద్రతే లక్ష్యం - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



కామారెడ్డి ప్రతినిధిజులై 7( జనం సాక్షి ) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా రవాణా అధికారి సూచనలతో పాఠశాల విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆటో రిక్షాల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను తరలిస్తున్న వాహనాలపై జిల్లా రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది.సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ, ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట్ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో విద్యార్థులతో నడుస్తున్న పలు ఆటో రిక్షాలను గుర్తించి, మోటారు వాహనాల చట్టం ప్రకారం సంబంధిత వాహనాలపై జరిమానాలు విధించారు.అనంతరం నాగిరెడ్డిపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకట రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సురక్షితమైన రవాణా సౌకర్యాలనే వినియోగించాలని, రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట రాంరెడ్డి మాట్లాడుతూ, తమ పిల్లలు ఏ విధమైన వాహనాల్లో పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారనే విషయంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.మరో కార్యక్రమంలో భాగంగా మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నారాయణ బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్‌ను కలిసి, పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను నిర్ణీత సమయాలకు నడపడంతో పాటు అవసరమైన సేవలను అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ, విద్యార్థుల ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.జిల్లా రవాణా శాఖ విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోదని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి.

## త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తాం: ఆర్డీవో రవీందర్ రెడ్డి

**పెద్ద కొడప్గల్ జూలై 07 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని బాబుల్ గావ్ గ్రామంలో మంగళవారం బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధులలో తిరుగుతూ గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన సభలో గ్రామస్తులు తెలిపిన సమస్యలకు స్పందిస్తూ... సంబంధిత స్థానిక అధికారుల నుంచి సమాచారం సేకరించి, ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు నివేదికను అందజేస్తామని తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, మిషన్ భగీరథ అధికారులు, సర్పంచ్ రవి, తదితరులు పాల్గొన్నారు.



## బుక్స్ అమ్ముతున్న నారాయణ స్కూల్..

**- ఏబీవీపీ ఫిర్యాదుతో పుస్తకాల గదులు సీజ్..**

**- ఎంఈఓ మల్లేశం..**



గోదావరిఖని, జనంసాక్షి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గోదావరిఖని శాఖ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ స్కూల్ లో అక్రమంగా పుస్తకాలు, యూనిఫార్మ్స్ అమ్ము తున్నారు. తల్లిదండ్రుల రక్తాన్ని పిలుస్తూ ఈ పుస్తకాల దందాలకు పాలుపడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. పుస్తకాల గదులను ఎంఈఓ సీజ్ చేశారు. అక్రమంగా స్కూళ్లలో కార్పొరేట్ స్కూల్ సంస్థలు ప్రజలను దోచుకోవడం ఆపకపోతే స్కూళ్లపై చర్యలు ఉంటాయని ఎస్ ఎఫ్ ఎస్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ పిడుగు సిద్ధార్థ, ఎస్ఎస్ డి జిల్లా కన్వీనర్ ఉదయ్, రిషిక్, ఆదిత్య, అభిషేక్, రుద్రాన్స్, తదితరులు డిమాండ్ చేశారు.

## మందకృష్ణ జన్మదినం సందర్భంగా ఉచిత పలకల పంపిణీ




**భిక్కనూరు జూలై 07 (జనంసాక్షి)**
ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని భిక్కనూరు పట్టణ కేంద్రంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు,ప్రభుత్వప్రాథమిక పాఠశాలకు చెందిన మొత్తం 35 మంది చిన్నారి విద్యార్థులకు ఉచితంగా పలకలను పంపిణీ చేశారు.చిన్నారుల ప్రాథమిక విద్యకు తమవంతు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు 16వ వార్డు కర్రోళ్ల రాజు తెలిపారు. విద్యాభ్యాసంలో పిల్లలను ప్రోత్సహించే ఉద్దేశంతో విద్యాసామగ్రిని అందజేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డమీది రాజు,కర్రోళ్ల శ్రీకాంత్‌తో పాటు అంగన్‌వాడీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు ఎం అనురాధ, ఉపాధ్యాయురాలు తాటికొండ సంధ్య, సంగీత, ఆయా శ్రీవాణి,యువకులు పాల్గొన్నారు.చిన్నారులకు విద్యాసామగ్రిని అందజేసిన వార్డు ప్రతినిధులు,యువకుల సేవాభావాన్ని ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామంలో విద్యపట్ల అవగాహన పెంచడంతో పాటు చిన్నారులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.



## కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ పర్సన్ ఇన్-ఛార్జ్ చైర్మన్‌గా కమిటీ బాధ్యతల స్వీకరణ

### పర్సన్ ఇన్-ఛార్జ్ చైర్మన్‌గా గడ్డం విలాస్ రెడ్డి..

**కరీంనగర్ బ్యూరో, జూలై 7 (జనంసాక్షి) :**
కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పర్సన్ ఇన్-ఛార్జ్ చైర్మన్‌గా గడ్డం విలాస్ రెడ్డి మంగళవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ సహకార ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు, ఎన్నికలకు ముందు ఉన్న పాత పి.ఐ.సి. కమిటీని యథావిధిగా కొనసాగించాల్సిందిగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే, ఆ కమిటీ మంగళవారం రోజు అధికారికంగా తమ బాధ్యతలను స్వీకరించింది. ఈ కార్యక్రమంలో ఎన్నికలకు ముందు ఉన్న పి.ఐ.సి. కమిటీ సభ్యులుగా మదుపు మోహన్, లక్ష్మణ్ రాజు, విద్యాసాగర్, సందీప్, ముక్క భాస్కర్, ముల లక్ష్మి, షామియోద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్క రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ సి.ఇ.ఓ నుగొండ శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ ఎలుక సుధాకర్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



**ముస్తాబాద్ జులై 07 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో పాటు 22 గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మేట రాజు ఆధ్వర్యంలో 32వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ సుధీర్ఘ పోరాటం ద్వారా ఏబిసిడి వర్గీకరణ సాధించారన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో మాదిగ జాతికి గుర్తింపు తీసుకువచ్చిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కింది. మాదిగ బిడ్డలు రిజర్వేషన్ వలన ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు . మందకృష్ణ మాదిగ పోరాటమే మనం అనుభవిస్తున్న ఫలితం కనిపిస్తుంది.ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా కన్వీనర్ శోభ రాణి, నాగరాజు, మహిపాల్, వెంకటేష్, మాజీ సర్పంచ్ నరసయ్య, బుచ్చయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గోస తలుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కి మెంగని మనోహర్



**ముస్తాబాద్ జులై 07 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర రైతుల ఉసురు తీసుకున్నటువంటి ఈ కాంగ్రెస్ పార్టీని ఈ రేవంత్ రెడ్డి సర్కారును 100 గజాల అడుగునబొంద పెట్టాలని ఃఖీూ పార్టీ రాష్ట్ర నాయకులు బీసీ సంఘం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ పిలుపునిచ్చారు ఒక యూరియా బస్తా కోసం రైతులు పడిగాపులు కాస్త ఉన్నారు రాష్ట్ర రైతుల ఉసురు తీసుకునటువంటి కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ నాయకులను తెలంగాణ రాష్ట్రం నుంచి తరిమి తరిమి కుడతారని అన్నారు రైతుల కోసం పోరాడుతున్న మా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టిన రాష్ట్ర రైతాంగం కోసం అవసరమైతే జైలు కూడా పోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు బాపు కెసిఆర్ గారి పాలనలో తెలంగాణ రాష్ట్ర రైతాంగం రైతు బంధు రైతు బీమా సకాలంలో యూరియా దుక్కిమందు సకాలంలో వడ్ల కొనుగోలు వడ్ల డబ్బుల చెల్లింపు చక చక పనులు అయ్యేవి కానీ కాంగ్రెస్ పాలనలో రైతులు హరిగోస పడుతున్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు అన్నామో రామచంద్రా అని నెత్తి గుద్దుకుంటూ ఉన్నారు రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా దుక్కిమందు అందేంతవరకు రాష్ట్ర రైతాంగం పక్షాన ఃఖీూ పార్టీ తరఫున మేమందరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఃఖీూ నాయకులు కొమ్మెట రాజు శీలం వెంకటేష్ జహంగీర్ తుమ్మలపల్లి శేఖర్ వల్లెపు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ (ఎస్. ఐ.ఆర్) ప్రక్రియ పై జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టాలి

### న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్..



**జగిత్యాల జులై , 7 జనంసాక్షి:**
జగిత్యాల జిల్లాలో జరుగుతున్న సర్ (ఎస్. ఐ.ఆర్) ప్రక్రియలో కొంతమంది బి.ఎల్.ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్స్) ల నిర్లక్ష్య వైఖరిపై ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్నాయనీ బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ అన్నారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో సర్ (ఎస్. ఐ.ఆర్) దరఖాస్తు ఫారాలు పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారునీ తెలిపారు. అలాగే, దరఖాస్తులు సమర్పించిన వారికి రిసీవ్డ్ కాపీ ఇవ్వడం లేదనే ఫిర్యాదులు కూడా వినిపిస్తున్నాయనీ పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులు ప్రజల్లో అయోమయానికి, ఆందోళన కు దారితీస్తున్నాయనీ అన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యులు, రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులు, వృద్ధులు మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సర్ (ఎస్. ఐ.ఆర్) దరఖాస్తులను ఎలా నింపాలో తెలియక ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ తెలిపారు. అందువల్ల జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ప్రతి గ్రామం, మండల కేంద్రంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా దరఖాస్తులు నింపడంలో సహాయం అందించాలనీ విజ్ఞప్తి చేశారు. అలాగే, ప్రతి దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రిసీవ్డ్ కాపీ అందేలా చర్యలు తీసుకోవాలనీ, బి.ఎల్.ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్స్) ల పనితీరును పర్యవేక్షించి, నిర్లక్ష్యంగా వ్యవ హరించే అధికారులపై తగిన చర్యలు తీసుకోవా లనీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి అర్హుడైన ఓటరుకు తన ఓటు హక్కును పరిరక్షించు కునే అవకాశం కల్పించడం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# మధ్యాహ్న భోజన కార్మికల సమస్యలను పరిష్కరించాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

**సైదాపూర్ జులై 7 (జనంసాక్షి)**

సైదాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మోడల్ స్కూల్ , రెసిడెన్షియల్ లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం సైదాపూర్ మండల కేంద్రం లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మండల సమితి ఆధ్వర్యంలో ఎం లక్ష్మి అధ్యక్షతన మండల సమావేశం జరిపారు ఇట్టి మహాసభలకు ముఖ్య అతిథులుగా టేకుమల్ల సమ్మయ్య, హాజరై మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18000 చెల్లిస్తామని వారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అనేక హామీలను ఇచ్చినప్పటికీ రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ కూడా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని జిల్లాలో పాఠశాలలు ప్రారంభమైనవి అయిన మెనూ పెంచడం జరిగింది. మెనూ ప్రకారం ఖర్చులు ఇవ్వడం లేదని అలాగే ప్రతి నెల జీతాలు బ్యాంకుల్లో పడడం బ్యాంకులలో జమ కాలేదని గతంలో పిల్లలకు వండినటువంటి డబ్బులు ఇంతవరకు రాలేని పరిస్థితి ఉన్నది వెంటనే పెండింగ్ బకాయిలను ఇస్తూ ప్రతినెల ఐదో తారీకు వరకు వేతనాలు ఇవ్వాలని గత ప్రభుత్వం 5000.. రూపాయలు ఇస్తానన్న మాట నీటి మాటలు గానే మిగిలిపోవడం జరిగింది. ఈ ప్రభుత్వ మైన కనీస వేతనం ఇవ్వాలి నీ అంగన్వాడీ కేంద్రాలకు ఏ రకంగానైతే వస్తువులు సప్లై చేస్తున్నారో మధ్యాహ్న భోజన కార్మికులకు కూడా అదే రకంగా నిత్యవసర వస్తువులు పప్పులు, నూనెలు, గుడ్లు, కూరగాయలు, సప్లై చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచి వాళ్ళ సమస్యలను పరిష్కరించి మెనూ ప్రకారం ప్రభుత్వమే సప్లై చేయాలని ప్రభుత్వానికి డిమాండు చేసినారు మహాసభ అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది . మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్. మండల నాయకులు శిరోజా, సారమ్మ, ప్రమీల వీరమ్మ, ఏం లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.






చిగురుమామిడిలో ఘనంగా ఎమ్మార్పీఎస్

# 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

## పద్మశ్రీ మంద కృష్ణ జన్మదిన వేడుకలను నిర్వహించిన నాయకులు

**చిగురుమామిడి జులై 07 (జనంసాక్షి):**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిగురుమామిడి బస్టాండ్ లో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి,పద్మశ్రీ మందకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దొబ్బల బాబు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ అలుపెరుగని పోరాట యోధుడని,బహుజన నాయకుడుగా అనేక ఉద్యమాలు చేసి పేద ప్రజల పక్షాన నిలిచారన్నారు.ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ను స్థాపించి మందకృష్ణ అనేక పోరాటాలు చేశారని,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా సాధనకు కృషి చేస్తున్నారని చెప్పారు.మందకృష్ణ ఏ పిలుపునిచ్చిన ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని బాబు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,గౌరవ అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య,నాయకులు మహంకాళి కొమురయ్య,చిట్టెల సతీష్,జిల్లెల రమేష్,జిల్లెల్ల రాజు, బెజ్జంకి జాక్స్,జిల్లెల అంజి,వేల్పుల సదానందం,మ్యాకల అంజయ్య, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## ఎస్ఐఆర్ ఇన్చార్జి తాళ్ల విజయ్ కుమార్ గౌడ్

**ఎడపల్లి, జూలై 7 ( జనంసాక్షి ) :**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు సాధించేందుకు ఎస్ఐఆర్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జాన్కంపేట్ గ్రామ ఎస్ఐఆర్ ఇన్చార్జి తాళ్ల విజయ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో మండల తహసీల్దార్ దత్తాద్రి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల విజయ్ కుమార్ గౌడ్ తన ఫారాన్ని తహసీల్దార్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ల విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఇప్పటికే గ్రామంలోని ప్రతి ఇంటికి బిఎల్వోలు ఎస్ఐఆర్ ఫారాలను అందించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇంకా ఫారాలు రానివారు నేరుగా బిఎల్ఓలను సంప్రదించాలని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన ఓటర్లకు ఓటు హక్కు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇందుకు బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు ఆదేశాల మేరకు ఎడపల్లి మండలంలో బూతు లెవెల్ గా ఇన్చార్జిలను నియమించడం జరిగిందని అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటును సాధించుకోవాలన్నారు. రెండు ఓటర్లు ఉన్న వారు వెంటనే ఒక ఓటును తొలగించుకొని తమ నిజాయితీని చాటాలని ఆయన కోరారు. ఎస్ఐఆర్ అంటే ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ప్రభుత్వం ఓటు హక్కు కల్పించేందుకు ఇచ్చిన అవకాశంగా భావించి ప్రతి ఒక్కరూ తమ కుటుంబ గుర్తింపుతో ఎస్ఐఆర్ ఫారాలను నింపి బిఎల్ఓకు అందించాలని ఆయన కోరారు. ఇంకా ఎవరికైనా ఎలాంటి అనుమానాలు తలెత్తిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులను సంప్రదించాలని వారు తమ అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు ఎస్ఐఆర్ ఫారాలను నింపి ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని తాళ్ల విజయ్ కుమార్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జాన్కంపేట్ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ నీలం కృష్ణ, గ్రామస్తులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# జిడికే 11 ఇంక్లైన్ గనిలో వర్షాకాల ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన..

**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు, ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జిడికే -11 ఇంక్లైన్ గని వద్ద కార్మికులకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డా. కె. పద్మ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు తదితర వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఇటువంటి వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ తమ నివాసాలు, కార్యాలయాలు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూడటం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు.అలాగే మరిగించి చల్లార్చిన తాగునీటిని వినియోగించడం, తాజాగా వండిన ఆహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శారీరక రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. జ్వరం, శరీర నొప్పులు, తలనొప్పి, అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని సూచించారు.వర్షం సమయంలో అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు గొడుగు లేదా రైన్‌కోట్ ఉపయోగించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. ముఖ్యంగా గని కార్మికులు విధుల నిర్వహణలో వ్యక్తిగత భద్రతా పరికరాలు (పి పి ఈ) ధరించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు వర్షాకాలంలో ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలను తెలుసుకొని తమ సందేహాలను వైద్య అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిడికే -11 ఇంక్లైన్ ఇంక్లైన్ గని మేనేజర్ మాథ్యూస్ జాన్సన్, గ్రూప్ ఇంజనీర్ నారాయణమూర్తి, పిట్ ఇంజనీర్ శ్రీ డి. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ వి. లక్ష్మీనారాయణ, సంక్షేమ అధికారి రవీందర్, ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జి. నరేష్, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బీఎల్ఓకు సర్ పత్రాల అందజేసిన పుట్ట దంపతులు

**మంథని, ( జనంసాక్షి ) :**

సర్ కార్యక్రమంలో బాగంగా పూరించిన ఓటరు నమోదు పత్రాలను బీఎల్ఓకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దంపతులు అందజేశారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో బీఎల్ఓకు పత్రాలు అందజేసిన వారు మాట్లాడుతూ.. ప్రతి ఓటరు పేరును జాబితాలో నమోదు అయ్యే అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.



## కేజీబీవీ విద్యార్థినిలకు యూనిఫాంలను అందించిన ఐకెపి అధికారులు

**ఎడపల్లి, జూలై 7 ( జనంసాక్షి ) :**



ఎడపల్లి మండలం కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం హాస్టల్ విద్యార్థులకు విద్యార్థినిలకు ఎడపల్లి మండల ఐకెపి అధికారులు యూనిఫామ్ లను మంగళవారం అందించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు యూనిఫారాలను కుట్టించే బాధ్యత ఐకెపి మహిళలకు అప్పగించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఈరోజు కేజీబీవీ విద్యార్థినిలకు రెండు జతలు మొత్తం 128 యూనిఫామ్ లను అందించడం జరిగినట్లు ఎడపల్లి మండల ఐకెపి ఎపిఎం రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మోహన్, ప్రిన్సిపల్ దీపిక, జిల్లా అధ్యక్షురాలు హేమలత, ఏపిఎం రాజేందర్, సిసి సాయిలు, మహిళలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సమరసత మరియు సనాతన ధర్మ పరిరక్షణే సమాజ లక్ష్యం..

## సమరసత వేదిక అఖిల భారత ప్రముఖ్ అప్పాల ప్రసాద్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 7 (జనంసాక్షి)**
సామాజిక సమరసత వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో వేములవాడలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన ఆది జాంబవుడు-ఆది ధర్మం(మాదిగల పవిత్ర గ్రంథం) పుస్తకావిష్కరణ కార్యక్రమం మంగళవారం రాష్ట్ర ఎస్సీ సంఘాల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు.సంత్ రవిదాస్ 650 జన్మ దినోత్సవ వేడుకల సందర్భంగా సంతు రవిదాస్, సంచార జాతుల సర్వే పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల మధ్య సయోధ్య ఉండాలని ఈ పుస్తకం మన ధర్మనికి ఉపయోగపడుతుందన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు.సంత్ రవిదాస్ 650 జన్మ దినోత్సవము సందర్భంగా సంత్ రవిదాస్, సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకాలను రాజన్న సన్నిధిలో ఆవిష్కరించడం ఆనందదాయకమన్నారు.అనంతరం సామాజిక సమరసత వేదిక అఖిల భారత కళా ప్రముఖ్ తెలంగాణ ప్రాంత సామాజిక సమరసత వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ 650 జన్మదిన వేడుకల సందర్భంగా ఆది జాంబవుడు -ఆది ధర్మం పుస్తకం ఆవిష్కరణ సాక్షాత్తు రాజన్న సన్నిధిలో జరగడం యాదృచ్ఛికమన్నారు.మన హిందూ ధర్మంలో ఆది జాంబవుడిని మాదిగ సమాజంలో ఆది పురుషుడిగా ధర్మస్థాపకుడిగా జ్ఞానవంతుడిగా



భావిస్తారని ఆయన గురించి జానపద కథలు పురాణ కథనాలు తరతరాలుగా మౌఖికంగా సంక్రమించారని కొన్ని సంప్రదాయాల ప్రకారం ఆయన దేవతలకు సేవ చేసే వాడిగా ధర్మాన్ని కాపాడిన వాడుగా వర్ణించబడుతున్నాడన్నారు.రామాయణంలో శ్రీరాముడుతో, మహాభారతంలో శ్రీకృష్ణునితో జాంబవంతుడికి సంబంధం ఉన్నదన్నారు.
జాంబవంతుడు అత్యంత శక్తి సంపన్నుడన్నారు. నేడు మనమంతా సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. సమాజంలో ఎక్కువ తక్కువ అనే కులాలు లేవని హిందూ ధర్మంలో కుల ప్రస్తావన లేదని మనమంతా ఒకే తల్లి భరతమాత బిడ్డలమన్నారు.పుస్తక రచయిత ప్రొఫెసర్ ఏకు తిరుపతి మాట్లాడుతూ మాదిగలకు అత్యంత పవిత్రమైన గ్రంథమని మన హిందూ ధర్మాన్ని మనమంతా కాపాడుకోవాల్సి నటువంటి బాధ్యత మనపై ఉందన్నారు.హిందూ ధర్మంలో భాగంగా ఉన్న దళిత వర్గాలకు మాత్రమే ఎస్సీలుగా రిజర్వేషన్లు పొందే అర్హత ఉంది కానీ మతము మారిన దళితులకు ఎస్సీ రిజర్వేషన్లకు అనర్హులు అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ హక్కుల అధ్యక్షులు మారేడు మోహన్ అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక కరీంనగర్ విభాగ్ సహసంయోజక్ మోర శ్రీనివాస్, వేదిక జిల్లా అధ్యక్షులు బోడ రవి ,ప్రధాన కార్యదర్శి కోడం రవి, కన్వీనర్ సుంకోజ్ రమేష్ చారి, నేషనల్ మెడికో ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు ,వేములవాడ పురపాలక సంఘ కౌన్సిలర్లు కోండ్లేపు ముత్యం,వంగల శ్రీనివాస్,కుమ్మరి శిరీష శ్రీనివాస్బీజేపీ సీనియర్ నాయకులు రేగుల మల్లికార్జున్, మైలారం శ్రీనివాస్ , బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ తెలంగాణ జేఏసీ నాయకులు డాక్టర్ మంజుల, బొత్త వెంకట మల్లయ్య, నర్సయ్య, ఎస్సీ, మోచి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సైదాపూర్ కేజీబీవీ నీ సందర్శించిన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే

**సైదాపూర్ జులై 7 (జనంసాక్షి)**
సైదాపూర్ మండలంలోని ఆకునూరు లో అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం , సైదాపూర్ ను సందర్శించి పాఠశాల లోని విద్యా, వసతి మరియు మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేజీబీవీ అదనపు గదుల నిర్మాణ పనులు, డార్మిటరీ, మరుగుదొడ్లు, తదితర మౌలిక సదుపాయాల పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి విద్యాభ్యాసం, వసతి, భోజనం మరియు ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి బోధన-అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తిని పెంపొందించే విధంగా ఆనందదాయక బోధన ను అమలు చేయాలని, ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనేలా బోధన నిర్వహించాలని ఉపాధ్యాయు లకు సూచించారు.అలాగే పాఠశాల ప్రాంగణంలో పరిశు భ్రత, పారిశుధ్యం, విద్యార్థినుల భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూక్య యాదగిరి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ మండల విద్యాధికారి కట్టా రవీంద్ర చారి జి సి డి ఓ డాక్టర్ ఉమారాణి మరియు సంబంధిత అధికారులు, పాఠశాల ప్రత్యేక అధికారి రజిత, సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పద్మశ్రీ మంద కృష్ణ జన్మదిన వేడుకలను నిర్వహించిన నాయకులు..

**చిగురుమామిడిజులై 7(జనంసాక్షి):**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిగురుమామిడి బస్టాండ్ లో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి,పద్మశ్రీ మందకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దొబ్బల బాబు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ అలుపెరుగని పోరాట యోధుడని,బహుజన నాయకుడుగా అనేక ఉద్యమాలు చేసి పేద ప్రజల పక్షాన నిలిచారన్నారు.ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ను స్థాపించి మందకృష్ణ అనేక పోరాటాలు చేశారని,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా సాధనకు కృషి చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,గౌరవ అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య,నాయకులు మహంకాళి కొమురయ్య,చిట్టెల సతీష్,జిల్లెల రమేష్,జిల్లెల్ల రాజు, బెజ్జంకి జాక్స్,జిల్లెల అంజి,వేల్పుల సదానందం,మ్యాకల అంజయ్య, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**రుద్రంగి జూలై 7 (జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ అలాగే శ్రీ పద్మశ్రీ మంద కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ... అణగారిన వర్గాల కోసం మందకృష్ణఎన్నో సేవలు చేశారని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరిస్తూ ఎమ్మార్పీఎస్ అనే వ్యవస్థ యొక్క మాదిగలకే కాదు అన్యాయం జరిగిన చోట బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. ఇప్పుడు వస్తున్న ఆరోగ్యశ్రీ పథకం అయితే ఏంది చేయూత వికలాంగుల పింఛన్లు అయితే ఏంది మన తెలుగు రాష్ట్రాలలో రేషన్ కార్డుల పెంపు అయితే ఏంది బలహీన వర్గాలకు ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అక్కడ ఈ జెండా నిలబడి కొట్లాడుతుందని తెలిపారు. అలాగే భారత రాజ్యాంగానికి ఎక్కడైతే మచ్చలు తెస్తున్నారని తెలిసినప్పుడల్లా రాజ్యాంగం అమలు అయ్యే విధంగా రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సింగారపు గంగాధర్, దయ్యాల శ్రీనివాస్,రోమాల అశోక్, దయ్యాల రమేష్ ,దయ్యాల పెద్దలు, గాడికంటి కొండయ్య ,అక్కెనపల్లి శ్రీనివాస్, దాసరి గంగరాజనీ ,సింగారపూ గంగారాజనీ, కట్కూరి దాస్, చిట్టి పక మల్లయ్య, సింగారం గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## రుద్రంగిలో మరమ్మతులతో మళ్లీ ప్రాణం పోసుకున్న అంబులెన్స్

### స్పందించిన సర్పంచ్ గండి నారాయణ ?

### వినియోగంలోకి తేవడంతో ప్రజల హర్షం

రుద్రంగి, జూలై 7 (జనం సాక్షి):
రుద్రంగి గ్రామపంచాయతీకి బీజేపీ నేత చెన్నమనేని వికాస్ రావు రెండు సంవత్సరాల క్రితం ఉచితంగా అందించిన అంబులెన్స్ డ్రైవర్, నిధులు లేక ఏడాదిగా ఇంద్ర చౌక్ ఏరియాలో పిచ్చి మొక్కల మధ్య నిరుపయోగంగా పడి ఉంది. టైర్లు పంక్చర్ అయి, తుప్పు పట్టి పూర్తిగా పాడైపోయిన స్థితిలో ఉన్న ఈ వాహనం కారణంగా ఎమర్జెన్సీ సమయంలో గ్రామస్తులు ప్రైవేట్ అంబులెన్స్‌లకు రూ.5 వేలు వరకు చెల్లించాల్సి వస్తోంది.మండల కేంద్రంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో 108 సేవలు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఈ అంబులెన్స్ వినియోగానికి నోచుకోలేదు. దీంతో మారుమూల గ్రామమైన ఉమ్మడి మానాల తాండా, రుద్రంగి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిపై 'జనం సాక్షి'లో వార్త ప్రచురితం కాగానే సర్పంచ్ గండి నారాయణ వెంటనే స్పందించారు.సిబ్బందితో కలిసి అంబులెన్స్‌ను పరిశీలించి,మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తెచ్చారు. సర్పంచ్ గండి నారాయణ మాట్లాడుతూ ? "దాత ఔదార్యంతో వచ్చిన అంబులెన్స్ వృథా కాకూడదు. గ్రామపంచాయతీ తరపున దత్తత తీసుకొని పూర్తి మరమ్మతులు చేయించాం. ఇకపై డ్రైవర్‌ను ఏర్పాటు చేసి రుద్రంగితో పాటు మానాల తాండా వంటి మారుమూల గ్రామాల ప్రజలకు అత్యవసర సేవలు అందేలా చూస్తాం" అని తెలిపారు.సర్పంచ్ చొరవతో అంబులెన్స్ మళ్లీ రోడ్డెక్కడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాత చెన్నమనేని వికాస్ రావుకు, సత్వరం స్పందించిన సర్పంచ్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## గంభీరావుపేట మండలంలో ఎరువులు, విత్తనాలు , పురుగుమందుల దుకాణాల తనిఖీ..

**గంభీరావుపేట జూలై 07 (జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలంలో మండల వ్యవసాయ అధికారి మరియు స్థానిక ఎస్.ఐ. సంయుక్తంగా ఎరువులు, విత్తనాలు మరియు పురుగుమందుల విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భం గా ఎరువుల స్టాక్ రిజిస్టర్, విత్తనాల స్టాక్ రిజిస్టర్, పురుగు మందుల స్టాక్ రిజిస్టర్, విక్రయ రికార్డులు, లైసెన్సులు, నిల్వలు మరియు బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న నిల్వలు రిజిస్టర్లలో నమోదైన వివరాలతో సరిపోల్చి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని, రైతులకు నిర్ణీత ధరలకే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు విక్రయించాలని, ప్రతి విక్రయానికి బిల్లు ఇవ్వాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే ఎరువుల (నియంత్రణ) ఉత్తర్వులు, విత్తనాల చట్టం మరియు పురుగుమందుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు గమనించినట్లయితే వెంటనే మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని కోరారు.





## ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు

### పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**గన్నేరువరం, జులై 07 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలకేంద్రంలోని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు రేపాక బాబు, టౌన్ అధ్యక్షులు రామంచ సంపత్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు అలాగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగరవేసి స్వీట్ పంపిణీ చేశారు.. ఈసందర్బంగా మండల అధ్యక్షులు రేపాక బాబు మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేసిన ఘనత ఆయనది అలాగే ఎస్సి వర్గీకనా ఆకాంక్షను కూడా సాధినిపెట్టిన ఘనత ఆయన సొంత చిన్నపిల్లల గుండె జబ్బుల నుండి కాపాడిన గనుడు బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడుతున్నా యోధుడు అతడు అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి రెండు తెలుగు రాష్ట్రాల పేద ప్రజల పక్షాన నిలబడిన ఆపదబంధవుడు అతను వితంతుల, వికలాగుల వృద్ధుల పెన్షన్స్ కోసం పోరాడి సాధించిన వీరుడు అతడు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామంచ ఈదయ్య, కవ్వంపెల్లి రాజయ్య, కవ్వంపెల్లి మునిందర్, వేదిరే రాజయ్య, వడ్లకొండ ఎల్లయ్య, కళ్ళేపెల్లి కొమురయ్య, కవ్వంపెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం

# ఫీజు రాయితీ అమలు చేయాలి

### మండల విద్యాధికారికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వినతి..

**రాయికల్ జూలై 7 జనంసాక్షి :**
జగిత్యాల జిల్లా కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేసి, అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) నాయకులు కోరారు.మంగళవారం రాయికల్ మండల విద్యా వనరుల కేంద్రం వద్ద విద్యాధికారి(ఎంఈఓ) శ్రీపతి రాఘవులకు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఇటీవల జారీ చేసిన ప్రొసీడింగ్స్‌లో జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్,అన్ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న అక్రిడిటేషన్ కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026–27 విద్యా సంవత్సరానికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని సూచించిన విషయాన్ని వారు గుర్తు చేశారు.అయితే మండలంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఈ ఆదేశాల అమలుపై స్పష్టత లేకపోవడంతో జర్నలిస్టు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల అధ్యక్షుడు గుర్రాల వేణుగోపాల్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులు ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని,వారి కుటుంబాల విద్యా భారం కొంత మేర తగ్గించేందుకు ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని తెలిపారు.కావున మండల పరిధిలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్‌ను తెలియజేసి,అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు మండలంలో 100శాతం ఫీజు రాయితీ అమలు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రధాన కార్యదర్శి నాగమల్ల శ్రీకర్,జిల్లా ఈసీ సభ్యుడు నాగిరెడ్డి రఘుపతి,ఉపాధ్యక్షుడు వాసరి రవి,సహాయ కార్యదర్శి గంగాధరి సురేష్,కార్యవర్గ సభ్యులు వాసం లింబాద్రి,అందె రంజిత్,ఎద్దండి జితేందర్,పాత్రికేయులు ఎనుగంటి రవి,ఉరుమడ్ల సంజీవ్ పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్...



**జనం సాక్షి రాయికల్ :**
రాయికల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి, ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఉద్యమ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్, మారంపెల్లి సాయికుమార్, లింగంపల్లి సుభాష్, లింగంపల్లి రాజేష్, లక్ష్మీనర్సయ్య, ధోనకంటి రాజేందర్, లింగంపల్లి గంగాధర్, అగ్గిమల్ల రాంప్రసాద్, సుంకే గంగరాజం, మారంపెల్లి గంగాధర్, బొమ్మేన ప్రకాష్, కండ్లపెల్లి శేఖర్, నల్ల నరేందర్ తదితరులు పాల్గొని ఎమ్మార్పీఎస్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఉద్యమ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## జంగపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్

## 20 కోట్ల వ్యయంతో ఏర్పాటు..

### ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం..



**గన్నేరువరం, జులై 07 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున 20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ మానకొండూరు నియోజకవర్గంలోని గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నందుకు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి గన్నేరువరం మండల అధ్యక్షులు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కటకం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి సంతోష్, చీమలకుంటపల్లి సర్పంచ్ జంగటి ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జెల్ల రాజేశ్వరి, జంగపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వర్కోలు వెంకట్, గన్నేరువరం గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్టు నాగరాజ్, నాయకులు అటికం రాజేశం గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## చాకలివానిపల్లి గ్రామంలో

# వనమహోత్సవ కార్యక్రమం

**గన్నేరువరం, జూలై 07 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలోని చాకలివానిపల్లి గ్రామంలో మంగళవారం వానమహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేపాక బానవ్వ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు, గ్రామస్థులు కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ రేపాక బానవ్వ పేర్కొన్నారు. “మొక్క నాటడం మాత్రమే కాదు, దానిని సంరక్షించడం కూడా మన అందరి కర్తవ్యం. ప్రతి ఇంటి ముందు, ప్రతి పాఠశాలలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మొక్కలు నాటి వాటిని పెంచితేనే వన గ్రామంగా సాకారం అవుతుంది” అని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కూన సంతోష్, గ్రామ కార్యదర్శి ఇట్టం రాజు, వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### గంభీరావుపేటలోఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భవ దినోత్సవం

### ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట జూలై 07(జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు ఇరిగి భాను జెండాను ఆవిష్కరించి సంస్థ ఆశయాలను గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగా జన్మదిన సందర్భంగా మా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ సామాజిక న్యాయం, మాదిగల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న ఉద్యమ సంస్థ అని పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ గ్రామాలు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం

## ఫీజు రాయితీ అమలు చేయాలి

### మండల విద్యాధికారికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వినతి

**జనం సాక్షి రాయికల్ :**
జగిత్యాల జిల్లా కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ను మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేసి, అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) నాయకులు కోరారు.మంగళవారం రాయికల్ మండల విద్యా వనరుల కేంద్రం వద్ద విద్యాధికారి(ఎంఈఓ) శ్రీపతి రాఘవులకు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఇటీవల జారీ చేసిన ప్రొసీడింగ్స్‌లో జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్,అన్ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న అక్రిడిటేషన్ కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 2026–27 విద్యా సంవత్సరానికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని సూచించిన విషయాన్ని వారు గుర్తు చేశారు.అయితే మండలంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఈ ఆదేశాల అమలుపై స్పష్టత లేకపోవడంతో జర్నలిస్టు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల అధ్యక్షుడు గుర్రాల వేణుగోపాల్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులు ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని,వారి కుటుంబాల విద్యా భారం కొంత మేర తగ్గించేందుకు ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని తెలిపారు.కావున మండల పరిధిలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్‌ను



తెలియజేసి,అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు మండలంలో 100శాతం ఫీజు రాయితీ అమలు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంఈఓను కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రధాన కార్యదర్శి నాగమల్ల శ్రీకర్,జిల్లా ఈసీ సభ్యుడు నాగిరెడ్డి రఘుపతి,ఉపాధ్యక్షుడు వాసరి రవి,సహాయ కార్యదర్శి గంగాధరి సురేష్,కార్యవర్గ సభ్యులు వాసం లింబాద్రి,అందె రంజిత్,ఎద్దండి జితేందర్,పాత్రికేయులు ఎనుగంటి రవి,ఉరుమడ్ల సంజీవ్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ పై పీడీ యాక్ట్. ప్రభుత్వ ధాన్యాన్ని దోచుకునే మిల్లర్లపై ఉక్కుపాదం

**- సీఎంఆర్ బియ్యం అక్రమ దారి మళ్లింపు నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు**

**- చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించం:పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సుల్తానాబాద్,జూలై 07(జనంసాక్షి) :**
ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రతా పథకాలకు భంగం కలిగిస్తూ, ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించి ప్రజల హక్కులను హరిస్తున్న వారిపై రామగుండం పోలీస్ కమిషనరేట్ రాజీ లేని వైఖరిని అవలంబిస్తోంది. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం కలిగించడమే కాకుండా,ప్రజలకు అందాల్సిన నిత్యావసర ధాన్య సరఫరా వ్యవస్థను దెబ్బతీసే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో,కరీంనగర్ జిల్లా కట్టరాంపూర్‌కు చెందిన బండారి మారుతి (43), కాట్నపల్లిలోని సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్, సౌభాగ్యలక్ష్మి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్నర్‌పై ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లైస్ ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్--1980 కింద ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ అమలు చేయబడింది. పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఈరోజు సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రంజిత్‌రావు, సుల్తానాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ కరీంనగర్ జిల్లా జైలుకు వెళ్లి,జైలర్ సమక్షంలో నిందితుడికి పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందజేసి,అనంతరం చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, 2023--24 రబీ, ఖరీఫ్ సీజన్లలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థతో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్న నిందితుడు మొత్తం 11,213.040 మెట్రిక్ టన్నుల వరిని స్వీకరించి, ప్రభుత్వానికి అప్పగించాల్సిన 7,624.867 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేయకుండా అక్రమంగా ఇతర రైస్ మిల్లులకు విక్రయించినట్లు తేలింది. ఈ చర్యల వల్ల ప్రభుత్వానికి రూ. 27 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. నిందితుడిపై 2024 నుంచి 2026 వరకు పెద్దపల్లి,కరీంనగర్ జిల్లాల్లో నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అనంతరం కూడా అదే తరహా నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం మరో కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న అతను తిరిగి విడుదలైతే మళ్లీ ప్రజా పంపిణీ వ్యవస్థకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,“ప్రభుత్వ ధాన్యం అనేది పేదల హక్కు. ఆ ధాన్యాన్ని అక్రమంగా దోచుకుని బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగించే వారిపై సాధారణ క్రిమినల్ కేసులతోనే ఆగిపోము. అవసరమైతే పీడీ యాక్ట్‌తో పాటు చట్టంలో ఉన్న అత్యంత కఠిన నిబంధనలను అమలు చేస్తాము. సీఎంఆర్ బియ్యం అక్రమ దారిమళ్లింపులో పాల్గొన్న ప్రతి వ్యక్తిని, నిర్వాహకుడిని, సహకరించిన వారిని, లబ్ధి పొందిన




వారిని గుర్తించి చట్టం ముందు నిలబెడతాము. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారిమళ్లించే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. అక్రమాలకు పాల్పడే వారు వెంటనే తమ కార్యకలాపాలను విరమించుకోవాలి. లేకపోతే పీడీ యాక్ట్‌తో పాటు కఠినమైన చట్టపరమైన నిర్బంధ చర్యలు తప్పవు.” అని హెచ్చరించారు. ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం,నిల్వ చేయడం,రవాణా చేయడం,విక్రయించడం లేదా ఇటువంటి నేరాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించే వారిపైనా సమానంగా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కేసులో పీడీ యాక్ట్ అమలుకు కృషి చేసిన పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు,ఎస్సై చంద్రకుమార్‌లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



## సిరికొండలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సామాజిక న్యాయం కోసం ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామని నాయకుల పిలుపు**

**సిరికొండ, జూలై 07 (జనంసాక్షి):**
సిరికొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిప్పర సంజీవ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి, ఉద్యమ చరిత్రను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రవిశంకర్, మొట్టల రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిరికొండ కారోబార్‌తో పాటు ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బోడ గణేష్ పాల్గొన్నారు. అలాగే శ్రీధర్, గొర్రె గణేష్, దినేష్, రాజేందర్, సంపత్, రాజన్న, గుర్రన్న, చిట్యాల బాలు, చిట్యాల శేఖర్, శ్రీకాంత్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఎమ్మార్పీఎస్ చేపడుతున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత ఉద్యమంలో చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో మండలంలోని యువకులు, విద్యార్థులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.




## ఆరెపల్లి రాహుల్ ని సన్మానించిన - సుల్తానాబాద్ బార్ అసోసియేషన్

**సుల్తానాబాద్,జూలై 07(జనంసాక్షి) :**
పట్టణానికి చెందిన న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెపల్లి రాహుల్ టి పి సి సి ఎస్సి,సెల్ రాష్ట్ర కార్యదర్శి గా నియామకమైన సందర్భంగా ఆరెపల్లి రాహుల్ ని బార్ అసోసియేషన్ న్యాయవాదులు, అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వొడ్నాల రవీందర్, ఉపాధ్యక్షులు ఆవుల శివ కృష్ణ, ఏ జి పి,అంజన్న, న్యాయవాదులు పడాల శ్రీరాములు, భూమయ్య, అంబాల నర్సయ్య, రవికిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**సుల్తానాబాద్,జూలై 07(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణంలోని రెండవవార్డు అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న దుస్తులను మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ,మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

సుల్తానాబాద్,జూలై 07(జనంసాక్షి) :
ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని అంబేద్కర్ కాలనీ 9వ వార్డులో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్, మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ కాలనీ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరు కావడం సంతోషకరమన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. 9వ వార్డు సభ్యుడు కల్లేపల్లి దేవేందర్ మాట్లాడుతూ కాలనీ ప్రజల అవసరాన్ని గుర్తించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసుల రాకపోకలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మండల సదానందం,రేచవేని శ్రీనివాస్,గాలిపెల్లి రాజమల్లు,కల్లేపల్లి శంకర్, రమేష్,ఎలిగేటి సదానందం, మహేందర్, శ్రీనివాస్, మనోజ్,దేవేందర్, బన్నీ,వినోద్,వడ్లూరి మహేష్, రాజయ్య, నంబయ్యతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు. రోడ్డు నిర్మాణానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు అంబేద్కర్ కాలనీవాసులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**- అన్ని వార్డులకు కరెంటు పోల్స్. మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**

సుల్తానాబాద్,జూలై 07(జనంసాక్షి) :
మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు 15 ఫైనాన్స్ నుండి 11 లక్షల రూపాయలతో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో కరెంటు పోల్స్ ఏర్పాటుకు పాలకవర్గం చర్యలు తీసుకుంది. మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ లాంఛనంగా 9వ వార్డులో కరెంట్ పోల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ అన్ని వార్డులలో కరెంటు పోల్స్ ఏర్పాటు చేస్తామని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పరిసర ప్రాంతాలలో కరెంట్ పోల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్, ఒకటవ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ కోటి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

